క్లుప్తంగా

ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

కోటబొమ్మాళి: ఎత్తురాళ్లపాడు పంచాయతీకి గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్‌గా నగరంపల్లి షణ్ముఖ ఎంపికయ్యారు. ఈయకు నియమకపత్రాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. సర్పంచ్ తలగాన గణపతిరావు, ఉప సర్పంచ్ టి.కనకారావు, పాఠశాల కమిటీ చైర్మన్ సనపల తేజ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పరామర్శలో దేవదాస్‌రెడ్డి తదితరులు

కంచిలి: అంపురం, బూరగాం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, అంపురం, బూరగాం గ్రామ నాయకులు మద్ది అప్పారావు, మడ్డు వెంకటరావు, మద్దిల భీమారావు ఉన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

కంచిలి: మండలంలోని ఎస్.ఆర్.సి.పురం పంచాయతీలో ఉపాధి హామీ పనులు మంళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు డొక్కరి బలరాం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బాబూరావు, టెక్నికల్ అసిస్టెంట్ దీపిక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, స్థానిక నేతలు గణప పాపారావు, కొల్లి మల్లేశ్వరరావు, గళ్యా వెంకటేష్, కర్రి మోహనరావవు, మట్ట లచ్చయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

కంచిలి: నేత్రాల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని ముండ్ల పంచాయతీ సర్పంచ్ రామచంద్ర ప్రధాన్ అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత నేత్రం వైద్యశిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 50 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. పది మందికి కళ్లద్దాలు, మరో పది మందికి శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించారు. సోంపేట ఆరోగ్యవరం నేత్ర వైద్య సహాయకులు వి.కిరణ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సందర్శన



రోగితో మాట్లాడుతున్న వసంతరెడ్డి

సంతబొమ్మాళి: బోరుభద్ర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రాత్రి సమయంలో వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు సమాచారం ఉందన్నారు. కావున రాత్రి సమయంలో కూడా సిబ్బంది ఉండేలా చూడాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక సర్పంచ్ బి.లక్ష్మీకాంతం, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రామకష్ణ ఉన్నారు.

ప్రీ ప్రైమరీ విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి



మాట్లాడుతున్న డీఈవో పగడాలమ్మ

టెక్కలి రూరల్: ప్రైవేట్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులైన ఎల్‌కేజీ, యూకేజీ చదివే విద్యార్థుల వివరాలు చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో బుధవారం సాయంత్రంలోగా అప్‌లోడ్ చేయాలని డీఈవో జి.పగడాలమ్మ అధికారులను ఆదేశించారు. టెక్కలి మండల విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్పీలతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. సీఆర్పీలు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి వెబ్‌సైట్‌లో చిన్నారుల వివరాలు నమోదు చేస్తున్నారో లేదో పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఈశ్వరప్రసాద్ సూపరిండెంటెంట్ ఐటీ సెల్ ఏఎస్‌వో పోలేశ్వరరావు, ఎంఈవో డి.నాగభూషణరావు ఉన్నారు.

● సంబరం



ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం.. కవిటిలోని చింతామణి అమ్మవారి సంబరాన్ని భక్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దను మేళతాళాలు.. బాణసంచా కాల్పుల మధ్య పట్టణ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. -కవిటి

● ఏకాహోమం

పొత్తంగి గ్రామంలో సోమవారం ప్రారంభమైన ఏకాహోమం మంగళవారం ముగిసింది. సోంపేట, మందస, పలాస, కంచిలి మండలాల్లోని 15 గ్రామాల బ్రాహ్మణులంతా 24 గంటల పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయత్రి కమిటీ ఆధ్వర్యంలో అర్చకుడు కాళీచరణ్‌మహాపాత్రో హోమం, పూజలు చేశారు. ఘటాలతో మహిళలు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



-మందస

● పెళ్లికానుక



కంచమ్మతల్లి ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు జగదీష్ పట్నాయక్ తన తల్లి క్రిష్ణవేణి జ్ఞాపకార్థం ఏడుగురు నూతన వధువులకు పెళ్లి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. రూ. పది వేల చొప్పున నగదు, చీర, గాజులు, పసుపు కుంకుమలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు రత్నాల భాస్కరరావు, సాహుకారి సోమేశ్వరరావు, మునకాల క్రిష్ణమూర్తి, మురళీమోహన్ పట్నాయక్, డొక్కరి ఖగయ్య, కొల్లి జగన్నాథరావు పాల్గొన్నారు. -కంచిలి

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● కన్వీనర్లు, గృహ సారథుల సమావేశంలో సమన్వయకర్త సాయిరాజ్



మాట్లాడుతున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్



పాల్గొన్న సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు

సోంపేట: రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే అజెండాగా అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. సోంపేటలో మండలంలోని వివిధ సచివాలయాలకు చెందిన జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లతో అవగాహన, శిక్షణ సమావేశాన్ని పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. మండల జేసీఎస్ కన్వీనర్ బుద్ధాన శ్రీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయిరాజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో మూడున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ పాలనను ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో శ్రీకాకుళం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఏపీ గ్రీనింగ్‌అండ్‌బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సోంపేట ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదమ్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తడక జోగారావు, కోఆప్షన్‌సభ్యుడు బినోద్‌కుమార్ పండా, బుద్ధాన శ్రీకృష్ణ పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం

● ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
● శ్రీకృష్ణపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. పాలతలగాం పంచాయతీ శ్రీకృష్ణపురం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. గడప గడపకు వెళుతుంటే ప్రజలు ఎదురొచ్చి స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దేలేదన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ భేదాల్లేకుండా సంక్షేమాన్ని పారదర్శకంగా అందిస్తున్న కారణంగా ప్రజలు ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మూడున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని ప్రజలకు తెలియజేసి.. అందుకు సంబంధించిన బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ, అట్టాల అప్పలనాయుడు, ఎన్ని మన్మథరావు, ఉప్పాడ లోకనాథం పాల్గొన్నారు.

ఆధార్ కార్డులో సవరణకు అవకాశం



రాంపురంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ తిరుమలరావు

మందస: విద్యార్థులకు సంబంధించిన ఆధార్‌కార్డుల్లోని సవరణలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు కోరారు. మండలంలోని ఆదిత్య జూనియర్, శాతవాహన, శ్రీకుమార్ జూనియర్ కళాశాలలతో పాటు దున్నవూరు, భైరిసారంగపురంలలోని ఆధార్ కేంద్రాలను మంగళవారం పర్యవేక్షించారు. ప్రభుత్వ పథకాలకు ఆధార్‌కార్డుల్లోని తప్పులు విద్యార్థులకు అవరోధంగా మారుతున్నాయన్నారు. విద్యార్థుల వద్దకే ఆధార్ సవరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మందస జూనియర్ కళాశాలలో ఈనెల తొమ్మిది నుంచి కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. అయా కేంద్రాల్లో బహడపల్లి, భైరిసారంగపురం, కొండలోగాం డిజిటల్ అసిస్టెంట్లు ఆనస్, శ్రావణ్, నాగేంద్రలను నియమించామన్నారు. అనంతరం సువర్ణపురం, బహడపల్లి, రాంపురం, దున్నవూరు, భేతాళపురం, లొహరిబంద, అంబుగాంలలో జరుగుతున్న సుస్థిరమైన లక్ష్యాలు(ఎస్‌డీజీ) సర్వేను తనిఖీ చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎం, మహిళాపోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు సంయుక్తంగా సర్వేను చేస్తున్నారు. ఎస్‌డీజీ సర్వేను సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు.

తేడాలను ప్రజలకు చెప్పండి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

● ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు సూచించారు. పెద్ద తామరాపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న సచివాలయ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో 11 సచివాలయాల పరిధిలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యవస్థలను విస్తృత పరుస్తూ వికేంద్రీకరణ చేశారని, దానిలో భాగంగానే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం స్థాపించారన్నారు. ప్రభుత్వ పాలన, పథకాలు అట్టడుగు స్థాయికి తీసుకెళ్లి వారి జీవన స్థితిగతులు మారుస్తున్న జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఐదు కోట్ల ఆంధ్రులకు ఉందన్నారు. చంద్రబాబు పాలనలో పచ్చచొక్కా వాళ్లకే పథకాలు అందించాలని అధికారులకు సూచనలు ఇవ్వగా.. సీఎం జగన్ మాత్రం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయాలని ఆదేశించారని గుర్తు చేశారు. దీనిని బట్టి చంద్రబాబు, జగనన్న పాలనకు మధ్య ఉన్న తేడాలను ప్రజలకు సవివరంగా తెలియజేయాలన్నారు. మండలానికి అత్యంత అవశ్యకమైన ఆఫ్‌షోర్‌ను పూర్తి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. భావనపాడు పోర్టు నిర్మాణంతో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ..ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అందరం సమన్వయంతో పనిచేస్తే నందిగాం మండలంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పది వేల ఓట్ల మెజారిటీ తథ్యమన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ బాధత్యగా పని చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు తమిరె దేవేంద్ర, కింతల ధర్మారావు, యర్ర చక్రవర్తి, తమిరె ఫాల్గుణరావు, తమిరె బలరాం, పుష్యా సత్యం, బార్నాన బాలక్రిష్ణ, టొంప రామారావు, రోణంకి ఢిల్లేశ్వరరావు, సైలాడ లావన్న, బాలక మధు, కణితి నారాయణమూర్తి, బూరె మోహనరావు, పైల కరుణాకర్, కంచరాన శ్రీదర్, తాడి చందు, కొల్లి శ్రీరాములు, రట్టి నాగరాజు ఉన్నారు.

ఆర్థికాభివృద్ధికి పొదుపు నిధులు



మాట్లాడుతున్న ప్రసాదరావు

ఇచ్ఛాపురం రూరల్: స్వయంశక్తి సంఘాలకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో నిరర్థకంగా ఉన్న పొదుపు నిధులను సంఘ సభ్యులు ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవచ్చని ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. మండల మహిళా సమాఖ్య భవనంలో వీవోఏలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. సంఘాల్లోని పొదుపు సొమ్మును ఆ నెలాఖరుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా వినియోగించుకోవచ్చన్నారు.

ఆదాయ పన్నుపై అవగాహన

కాశీబుగ్గ: పలాస కాష్యూ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ (పీసీఎంఏ) భవనంలో ఆదాయ పన్ను అధికారులు జీడి పరిశ్రమలదారులకు టీడీఎస్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. సంఘ అధ్యక్షుడు మల్లా సురేష్‌కుమార్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఆదాయ పన్ను డిప్యూటీ కమిషనర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పన్ను చెల్లింపుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆదాయపన్ను అధికారి కె.బాబ్జీ, లోకల్ ఆడిటర్స్ పి.వి.సతీష్, సంజీత్, మనీల్, రవితేజ, పీసీఎంఏ కార్యదర్శి కె.వి.శివక్రిష్ణ, కోశాధికారి పట్నాన రవికాంత్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ప్రెసిడెంట్ మల్లా రామేశ్వరరావు, కార్యదర్శి టి.శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బొడ్డపాడు క్రీడాకారుల ప్రతిభ



పతకాలతో నితిన్

కాశీబుగ్గ: బొడ్డపాడు గ్రామానికి చెందిన మద్దిల వెంకటేష్, నితిన్‌లు జాతీయస్థాయి కరాటే పోటీల్లో రాణించారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో వెంకటేష్ బంగారు, నితిన్‌కు వెండి, కాంస్య పతకాలు సాధించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజలతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్

● జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
● బూరగాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కంచిలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. బూరగాం గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు తెలియజేశారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన వ్యత్యాసాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు చేరువ చేస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో దేవుడి దయతో, మీ అందరి చూపులతో మంచి చేశామని, ఇక ముందు కూడా మంచి చేస్తామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సాయిరాజ్ కోరారు. కార్యక్రమంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడాప్ కార్పొరేషన్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఇచ్ఛాపురం ఏఎంసీ అధ్యక్షుడు నూతలపాటి బాబూరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మాస్టీల మంజు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మడ్డు డిల్లమ్మ, మడ్డు వెంకటరావు, మద్దిల ఢిల్లీరావు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి దంపతులు

కాశీబుగ్గ: కాలుష్య నియంత్రణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో గ్రీన్‌ఆర్మీ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సతీమణి శ్రీదేవితో కలిసి మారేడు మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో ఎక్కువగా ఫ్రిజ్‌లు, ఏసీలు వాడడం కంటే పచ్చటి మొక్కలు వద్ద గడపాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలను నాటాలని కోరారు. మంత్రి సతీమణి శ్రీదేవి మాట్లాడుతూ.. సమాజహితం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, గ్రీన్‌ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, కార్యదర్శి బి.టి.రావు, సభ్యులు నూకల శ్యాంసుందర్, నారాయణ, మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతికుమారి, రమణ, పవన్ పాల్గొన్నారు.

ఆలయాలకు నిధులివ్వండి



వైవీ సుబ్బారెడ్డిని కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని వివిధ ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం జీర్ణోద్ధరణ ఆలయ పునర్నిర్మాణ పథకం, నూతన ఆలయాల నిర్మాణానికి దేవస్థానం నుంచి ఉదారంగా నిధులిచ్చి సహకరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. ఈ మేరకు విశాఖపట్నం పర్యటనకు వచ్చిన ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. కవిటి మండలం ముత్యాలపేటలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి టీటీడీ నుంచి విగ్రహాల ఏర్పాటుకు నిధులు ఇవ్వాలని, నియోజకవర్గం పరిధిలోని పలు ఆలయాలకు సైతం అభివృద్ధి చేసేందుకు నిధులు అందించి సహకరించాలని కోరినట్టు చైర్‌పర్సన్ తెలిపారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

సంక్షిప్తంగా...

ఆర్టీసీ బస్సు నడిపేందుకు చర్యలు

ఇచ్ఛాపురం రూరల్: సరైన రోడ్డు సౌకర్యం లేక బి.తోటూరు, బిర్లంగి, మశాఖపురం గ్రామాల ప్రజలు గతంలో ఇబ్బంది పడేవారు. అయితే అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడున్నరేళ్లలో రూ.2 కోట్లతో తారు రోడ్డును నిర్మించింది. దీంతో బస్సును ఈ ప్రాంతానికి రప్పించేలా ఎంపీపీ బోర పుష్ప కృషి చేశారు. ఇందులో భాగంగా పలాస ఆర్టీసీ డిపో అసిస్టెంట్ డీఎం పి.సంతోష్ కుమార్, ఎంపీపీ పుష్ప మంగళవారం ఈ ప్రాంతంలో పర్యటించారు. బస్సు అవశ్యకతను ఆర్టీసీ అధికారులకు వివరించారు.

గడ్డివాము దగ్ధం

వజ్రపుకొత్తూరు: దుక్కవానిపేటలో సోమవారం అర్ధరాత్రి దాటాక రైతు అవగాన లింగరాజుకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. వజ్రపుకొత్తూరు పోలీసులకు రైతు ఫిర్యాదు చేయడంతో సంఘటనా స్థలాన్ని ఎస్సై వై.మధుసూదనరావు మంగళారం పరిశీలించారు.

ఈక్రాప్‌పై సూపర్ సర్వే

కోటబొమ్మాళి: మండలంలోని 43 రెవెన్యూ గ్రామాల్లో రబీ పంటల్లో ఈక్రాప్ నమోదుపై సూపర్ సర్వే చేపడుతున్నామని తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ తెలిపారు. కొత్తపేట రెవెన్యూలో రైతు మట్ట అప్పన్నకు చెందిన సర్వే నంబర్ 125-12లో వేరుశనగపంటపై ఈక్రాప్ నమోదుకు సంబంధించి మంగళవారం సూపర్ సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఆర్ఐ శివరామక్రిష్ణ, వీఆర్వో రాము పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలే కీలకం

కోటబొమ్మాళి: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఆశ కార్యకర్తలదే కీలకపాత్రని డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్‌కుమార్ అన్నారు. తిలారు పీహెచ్‌సీలో మంగళవారం ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కుష్ఠి, మలేరియా, ఫైలేరియా నివారణ, వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. వీటి అమలులో ఆశ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ. శేషుబాబు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆధార్ అప్‌డేట్

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల పరిధిలో విద్యార్థుల ఆధార్, బయోమెట్రిక్ అప్‌డేట్ చేపట్టారు. గాంధీనగర్ సచివాలయం పరిధిలో 32 మందికి, బత్తులవీధిలో 31, సూదికొండ (జీజే కళాశాల)లో 28 మందికి సంబంధించి ఆధార్ అప్‌డేట్ చేసినట్టు అధికారులు తెలిపారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, కమిషనర్ టి.రాజగోపాలరావు పరిశీలించారు.

మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

కోటబొమ్మాళి: అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. కన్నెవలస పంచాయతీ చుట్టుగుండం గ్రామానికి చెందిన షాహుకారి దివాకర్ 13 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా మంగళవారం పట్టుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ బి.నాగవేణి, ఎస్సై డి.ప్రభాకరరావు తెలిపారు. దివాకర్‌పై కేసు నమోదుచేసి నరసన్నపేట కోర్టులో హాజరు పరిచామన్నారు.

మొక్కలను సంరక్షించాలి

● జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు



మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారి లవరాజు

ఇచ్ఛాపురం రూరల్: ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని 21 పంచాయతీల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన 5,750 మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత వేతనదారులతో పాటు అధికారులపై ఉందని జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు స్పష్టం చేశారు. పది రోజులుగా మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ముగిసింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్నారు. సుమారు తొమ్మిది వందల మొక్కలు లేనట్లు డీఆర్పీలు గుర్తించిన నేపథ్యంలో లవరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని ఆదేశించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా ఉపాధి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూస్, ఎస్ఎస్ఏ శాఖలకు సంబంధించి 481 పనులకు 10,12,47,142 రూపాయలు వెచ్చించినట్టు తెలిపారు. ఎస్ఆర్పీ బి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రొసిడింగ్ అధికారి బి.మురళీకృష్ణ, హెచ్ఆర్ మేనేజర్ ఎస్.శ్రవణ్‌కుమార్, ఇచ్ఛాపురం ఏపీడీ ఎస్.అమ్మినాయుడు, ఎంపీపీ బోర పుష్ప, ఎంపీడీవో కె.రామారావు, ఏపీవో పి.శ్రీనివాసరావు, వీఆర్వో ఉప్పాడ రాజారెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.